విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

మామిళ్ళపల్లెలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-పొన్నూరు : మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పర్యటించారు. శుక్ర వారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా అధికారిక పర్యటన ఉన్న నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించారు. స్థానిక పాఠశాల, సచివాలయ ప్రాంతాలలో పర్యటించి ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారు. తెనాలి ఆర్డిఓ ప్రకార్ కౌర్, పొన్నూరు తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్, శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

మూడో రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని మున్సిపల్ కార్మికుల సమ్మె గురువారం మూడవ రోజుకు చేరింది. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆప్కాస్ రద్దు చేయాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో కార్మికులు సమ్మె చేపట్టారు. జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సీఐటీయూ నాయకుడు నిమ్మకూరు రమేష్ బాబు, మున్సిపల్ సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టిన అధికారులు

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలో గత రెండు రోజులుగా మున్సిపల్ సిబ్బంది సమ్మె చేపట్టిన నేపథ్యంలో పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ నయూం అహ్మద్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సచివాలయ శానిటరీ సిబ్బంది కలిసి ప్రైవేటు సిబ్బందితో పట్టణంలోని ప్రధాన కూడళ్లలోని చెత్త చెదారం వ్యర్థాలను యుద్ధప్రాతిపదికపై పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

గ్రంథాలయంలో స్టడీ మెటీరియల్

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల గ్రంథాలయంలో గురువారం గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారి కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జ్, జాయింట్ కలెక్టర్ జి.రాజ కుమారి ఆదేశాల మేరకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ పుస్తకాలలో భారతదేశపు చరిత్ర, జాగ్రఫీ, అర్థమెటిక్, జనరల్ నాలెడ్జ్, ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర, భారత రాజ్యాంగం, సంబంధించిన పుస్తకాలు లైబ్రరీలో ఉన్నవి. దుగ్గిరాల, పరిసర ప్రాంతాల్లో పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలని మండల గ్రంథాలయ ఇన్‌చార్జ్ బి.జ్యోతి తెలియజేశారు. కరెంట్ అఫైర్స్ పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

17వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర-ఫిరంగిపురం : అంగన్‌వాడీల సమ్మె గురువారం 17వ రోజుకు చేరింది. అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులందరికీ గ్రాడ్యుటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని కోరుతూ ముఖ్యమంత్రికి ఉత్తరాలు రాసి పంపించారు. అనంతరం మండల కేంద్రానికి వచ్చిన గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మంజుల సువర్ణ మేరీ, పి.రజిని, పద్మ, సీతారాఘవ నందిని తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలకు గ్రూప్స్ పుస్తకాలు

విశాలాంధ్ర-తాడికొండ : విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు తాడికొండ శాఖ గ్రంథాలయం మహిళా గ్రంథాలయం పొన్నెకల్లు శాఖ గ్రంథాలయానికి పుస్తకాలు అందుబాటులో ఉంచినట్లు శాఖ గ్రంథాలయ అధికారి జి.శ్రీనివాసరావు, ఏ.మల్లేశ్వరి, పి.సుబ్బారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పుస్తకాలు కావలసినవారు ఆన్‌లైన్ డిమాండ్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అవసరమైన వారికి పుస్తకాలను పంపించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర, తెనాలి : కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం తెనాలి కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఘనంగా జరిగింది. డా.చందు సాంబశివుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం వస్తుందని నాయకులను తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని అన్నారు. కర్లపూడి బుల్లియ్య, ఎం.పూర్ణచంద్రరావు, స్టీవెన్‌బాబు, శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెత్తను ప్రత్యామ్నాయ సిబ్బందితో తొలగింపు

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది చేస్తున్న సమ్మెతో తెనాలి కమీషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఆరోగ్య సిబ్బంది, 50 మంది అదనపు సిబ్బందిని కేటాయించి చెత్త మురుగును తొలగింపచేస్తున్నట్లు ఆరోగ్య అధికారిణి డా.హెలిన్ నిర్మల అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ సమ్మెతో పురప్రజలకు కలిగే ఇక్కట్లు తొలగించాలనే శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, నగరదీపికలతో ఎక్కువ సిల్ట్ పేరనీయకుండా చేస్తున్నామన్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన పదార్థాలపై తాను సిబ్బందితో తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు.

మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గ మహిళలకు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూర్తి భరోసా కల్పిస్తున్నారని రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య పేర్కొన్నారు. స్త్రీ శక్తి ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో గురువారం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 36వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నె కుసుమా, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు అందించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కౌలు రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా బ్యాంకర్లు విరివిగా రుణా లు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ కన్సల్టేటీవ్ కమిటీ మీటింగ్ (డీసీసీ), డిస్ట్రిక్ లెవల్ రివ్యూ కమిటీ మీటింగ్ (డీఎల్ఆర్సీ) బ్యాం కర్లు, జిల్లా అధికారులతో జరిగింది. సమావేశంలో ఎజెండా అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధి కంగా పంటలు సాగు చేస్తున్నది కౌలు రైతులే అని వారికి ఇబ్బందులకు గురి చేయకుండా వారికి అత్యధిక ప్రాధా న్యత ఇచ్చి పంట రుణాలు అందించాలన్నారు. ఇప్పటి వరకు కౌలు రైతులు 7,339 మందికి కేవలం 44.90 కోట్ల రూపాయలు మాత్రమే రుణాలు అందించారన్నారు. ఇది ఇప్పటి వరకు 29 శాతమే మాత్రమే లక్ష్యం పూర్తి చేసిందన్నారు. రాబోయే మూడు మాసాలలో వంద శాతం కౌలు రైతులకు రుణాలు అందించాలన్నారు. అలాగే విద్యా రుణాలు 221 కోట్ల రూపాయల లక్ష్యానికి గాను కేవలం 59.29 కోట్ల రూపాయలు రుణాలు ఇవ్వ డంపై కలెక్టర్ విచారం వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విదేశీ విద్యకు కూడా కోట్ల రూపాయలు విద్యార్థులకు అందిస్తున్నదని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ప్రాధాన్యత రంగానికి సంబం ధించిన గృహ ఋణాలు 813 కోట్ల ఋణ లక్ష్యానికి గాను కేవలం 88.05 కోట్లు మాత్రమే ఇవ్వడం ఏంటని అభ్యంతరం వ్యక్తం చేశారు. పేద ప్రజల జీవన ప్రమా ణాలు పెంచటానికి, మెరుగైన ఉపాధి కల్పించటానికి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించటానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్న పథకాలకు నిర్దేశిత లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసి జిల్లా ప్రగతిలో బ్యాంకర్లు భాగస్వాములు కావాల న్నారు. సమావేశంలో రీజనల్ హెడ్, డిజియం యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కుందన్ లాల్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, నాబార్డు డీడీఎం జి.శరత్ బాబు, ఆర్బీఐ మేనేజర్ శంకర్ జిత్ ఎం భజని, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ అఫ్ కామర్స్ కోఆర్డినేటర్ పరిమళ, యూనియన్ బ్యాంక్ ఏజీఎం అశ్వత్ నాయక్, ఆర్బీఐ ఏజీఎంఆర్ కె.హనుమ కుమారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మదర థెరిస్సా స్ఫూర్తితో వికలాంగులకు సేవ చేయాలి

విశాలాంధ్ర-పొన్నూరు : దివ్యాంగులకు సేవ చేయటంలో మదర్ థెరిస్సాను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు బందారుపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 64 అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు స్థానిక డాన్ బాస్కో ఆశ్రమంలో వికలాంగుల పోరాట సమితి జాతీయ మహిళా అధ్యక్షురాలు కొల్లి మాధవి అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని ఆయన పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న డాక్టర్ టి.రాజారావు మాట్లాడుతూ వికలాంగుల సేవ విశ్వ మానవ సేవ అని ఆయన పేర్కొన్నారు. వికలాంగులకు ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయన్నారు. వికలాంగులు వారి హక్కుల సాధనకు ఉమ్మడిగా పోరాటం సాగించాలన్నారు. రావూరి యువ సేన అధ్యక్షులు రాఘవేంద్ర మాట్లాడుతూ దివ్యాంగులను దైవ స్వరూపాలుగా భావించి వారికి సేవ చేయాలన్నారు. జాతీయ మహిళా అధ్యక్షురాలు కొల్లి మాధవి మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులను కేటాయించి వారి సంక్షేమానికి ఖర్చు చేయాలన్నారు. కేక్ కట్ చేసి దివ్యాంగులకు పంచారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు తోడేటి శ్రీనివాస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి పొన్నూరు అధ్యక్షులు కోగంటి రామకృష్ణ, చిట్టినేని సుబ్బారావు, శ్రీను, ఏ.భాను, ఆకుల సూర్యనారాయణ, జి.ఆదిశేషు, పి.శ్రీనివాస్ రెడ్డి, కె.వెంకటరెడ్డి, జి.లక్ష్మణ్, షేక్ ఖాజా నాయక్, జి.దుర్గా, డి.ఉదయ్ కిరణ్, చిలకా విజయ్, పసుపులేటి కిరణ్ కుమార్, తోట ఫణి, పి.కృష్ణారావు, పిన్నమనేని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పూల వెంకటేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-పెదకాకాని : భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ కామ్రేడ్ పూల కృష్ణమూర్తి కుమారుడు కామ్రేడ్ పూల వెంకటేశ్వర రావు(49) బుధవారం రాత్రి కన్నుమూశారు. వారికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ పూల కృష్ణమూర్తి కుటుంబం ఐదుగురు అన్నదమ్ములు వారి కుటుంబంలో రెండవ సంతానం అయిన పూల వెంకయ్య భారత కమ్యూనిస్ట్ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ పెదకాకాని పాతూరులో రాజకీయాలను శాసిస్తూ ఉండేవారన్నారు. గ్రామంలో ఎటువంటి వడిదుడుకులు వచ్చిన పార్టీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేసి గ్రామస్తుల మన్నన పొందారని అన్నారు. ముఖ్యంగా ఏవైనా సమస్యలు ఉంటే పార్టీ దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉండేవారు. వారి కుటుంబంలో అతి చిన్నవాడైన వెంకటేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

రేపు రచయితల సదస్సు

విశాలాంధ్ర-తెనాలి : సమకాలీన సాంఘిక పద్యనాటక రచన, సాంఘిక నాటక రచనలపై రచయితలకు శనివారం ఉదయం9 గంటల నుండి సదస్సు ఏర్పాటు చేసినట్లు కళలకాణాచి, తెనాలి వ్యవస్థాపక అధ్యక్షులు బుఖ్ఖా సాయిమాధవ్ తెలిపారు. తెనాలి, గాంధీనగర్ సిపిఐ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత పద్యానికి దూరమవుతున్నారని, వారికి చేరువ చేయాలన్న ప్రయత్నంలో భాగంగా 2024 సమకాలీన సాంఘిక పద్యనాటక పోటీలు నిర్వహించాలని కళలకాణాచి,తెనాలి మరియు వేదగంగోత్రి ఫౌండేషన్, విజయవాడ నిర్ణయించాయని అన్నారు. ఎంపికైన ప్రతి నాటిక రచనకు రూ.25వేలు పారితోషికాన్ని అందించనున్నట్లు ఆయన చెప్పారు. మన అనుభవాలు, అభిప్రాయాలు, ఆలోచనలు పంచుకుందాం.. మార్పుకోసం ఓ ప్రయత్నం చేద్దాం అన్నారు. కార్యక్రమంలో కళాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర, తెనాలి : మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె గురువారం మూడవ రోజుకు చేరిన సందర్భంగా తెనాలి మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసుకున్న శిబిరంలో చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. యూనియన్ కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కనీసం రూ.26 వేలు చెల్లించాలన్నారు. తెనాలి ఈఎస్ఐ ప్యానల్ క్రింద 3200 మంది కార్మికులు ఉన్నారని మున్సిపల్ కార్మికులతో పాటు కుమార్ పంప్స్, డాల్‌మిల్స్ షాపింగ్ కాంప్లెక్స్, హాస్పటల్స్ తదితర సంస్థలలో దాదాపు 12 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరందరికి న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. తెనాలి శాసనసభ్యులు శివకుమార్ చొరవ తీసుకొని వారి కోర్కెలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్ ఆలీ, పద్మ, వెంకటేశ్వర్లు, చంటి పద్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ విద్యార్థులకు నాణ్యమైన విద్య

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు పులిపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉర్దూ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను గురువారం ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబోధనలో కాలానుగుణంగా ఆధునిక పద్ధతులను ప్రవేశపెడుతున్న ప్రభుత్వం, ఉపాధ్యాయులకు నిరంతరం శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని చెప్పారు. అత్యుత్తమ మెటీరియల్‌తో పాటు విద్యాబోధనలో నిపుణులైన ఉపాధ్యాయులను రీసోర్స్‌పర్సన్లుగా ఎంపిక చేసి అత్యుత్తమ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రభుత్వం ఉర్దూ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని సదుపాయాలతో కూడిన అత్యుత్తమ బోధన, నాణ్యమైన విద్య అందిస్తోందని అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకుని, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు. శిక్షణా తరగతుల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్వీఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలో కించపరిచే సన్నివేశాలుంటే అడ్డుకుంటాం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వ్యూహం సినిమాతో సమాజంలో విద్వేషాలు రాజకీయ పార్టీల మధ్య గొడవలు సృష్టిస్తే చూస్తూ ఊరుకో మని, తెలుగుదేశం జనసేన అధినాయకత్వాన్ని కించ పరిచే వ్యూహం చిత్రంలో సన్నివేశాలుంటే సినిమాను కచ్చితంగా అడ్డుకుంటామని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ హెచ్చరించారు. రాంగోపాల్ వర్మ వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం ఆయన చిత్రపటానికి చెప్పుల దండవేసి స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయం నుండి లాడ్జి సెంటర్ వరకు ఊరేగించి దహనం చేసారు. ఈ సందర్భంగా సాయికృషణ మాట్లాడుతూ రాంగోపాల్ వర్మను రాష్ట్ర బహిష్కరణ చేయాలని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకై నాలుగున్నరేళ్లుగా జరిగిన దాడులు పైన టిడిపి జనసేన అధినేతలకు ఒక్కరోజు కూడా అపాయింట్మెంట్ ఇవ్వని డీజీపీ సమాజానికి చేటు చేసే రాంగోపాల్ వర్మకు ఎలా ఇచ్చారు అని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, దాసరి రాజా మాస్టర్, దామచర్ల శ్రీనివాస్ రావు, గుత్తికొండ కిరణ్ యాదవ్ తదితరులు పాల్గున్నారు.

ఆడుదాం ఆంధ్ర నిర్వహణ తీరుపై క్రీడా సంఘాల ఆగ్రహం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ పాలనలో క్రీడా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కుమార్ క్రాంతి కుమార్ విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆడుదాం ఆంధ్ర క్రీడల నిర్వహణ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో లేని పే అండ్ ప్లే విధానాన్ని తెచ్చి క్రీడలకు విద్యార్థులకు దూరం చేసారన్నారు. రాష్ట్రంలో ఒక్క స్టేడియం కూడా నిర్మాణ చేసే ఆలోచన జగన్‌క రాలేదన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ పాఠశాలలో వ్యాయమ ఉపాధ్యాయులు లేరన్న విషయం సీఎంకు తెలుసని, ప్రభుత్వ స్టేడియాలను మరుగున పెట్టి ప్రైవేట్ విద్యా సంస్థల్లో క్రీడల నిర్వాహణ సిగ్గు చేటని విమర్శించారు. విద్యార్థులకు బిపి, షుగర్లు రావన్న విషయాన్ని సీఎం తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు ఓట్లు లేకపోవడం వల్లే క్రీడలను జగన్ నిర్లక్ష్యం చేసారన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే ఆడుదాం ఆంధ్ర అంటూ ఎన్నికల రాజకీయం చేస్తున్నారన్నారు. ఏపి ప్రభుత్వంలో క్రీడా రంగం బడ్జెట్ ఎంతో సీఎంకు తెలుసా అని ఎద్దేవా చేశారు.

అంగన్‌వాడీలకు వీఆర్ఏల సంఘీభావం

విశాలాంధ్ర-తాడికొండ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న దీక్ష గురువారానికి 17వ రోజుకు చేరింది. అంగన్‌వాడీలకు వీఆర్ఏలు సంఘీభావం ప్రకటించారు. అంగన్‌వాడీలు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. వంద కార్డులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి పంపించారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఐటీయూ నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మో హన్రావు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కర రావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కె.జగన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం సలీం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 138 సంవత్సరాల అయిందన్నారు. భారతదేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ ముందుందన్నారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందన్నారు. 2024 ఎన్నికలలో తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంటేటి జీవన్ సాగర్, కొప్పాకుల కృష్ణారావు చౌదరి, మహిళా అధ్యక్షురాలు కూర్మాల రాధిక, పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్ కుర్రా పున్నారావు, కాపు సాధికారిక జిల్లా చైర్మన్ రేమినిశెట్టి హనుమంతరావు, నాయకులు దర్శనపు శామ్యూల్, గోలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ చిరు వ్యాపారులకు చేయూత

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మైనార్టీ నాయకులు షేక్ హూస్సేన్ సంయుక్త సహకారంతో మంగళగిరి పట్ట ణంలోని 23 మంది చిరు వ్యాపారులకు చేయూతనందించారు. మంగళగిరి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద 10 మందికి తోపుడు బండ్లు, 5 మందికి టిఫిన్ బండ్లు, నలుగురు కార్మికులకు ఫ్లాట్ ఫామ్ రిక్షాలు, ఇద్దరికి వెల్డింగ్ మిషన్లు, ఒక్కరికి సోడా బండి, మరొకరికి బడ్డీ కొట్టు పంపిణీ చేశారు. స్థానిక టీడీపీ నాయకులు గురువారం ఈ బళ్లను లబ్ధిదారులకు అందజేశారు. నారా లోకేష్, షేక్ హూస్సే న్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమ న్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత పనులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పేదల జీవనోపాధి కోల్పో యేలా జగన్ ప్రభుత్వ వ్యవహారిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు తోట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : స్వాతం త్రం వచ్చి 75 ఏళ్ళు దాటినా వడ్డె రల జీవితాల్లో వెలుగులు లేవని నిరక్షరాస్యులు గానే బతుకుతున్నా రని వడ్డెర సేవా సంఘం తిరు పతి జిల్లా అధ్యక్షులు తురక అమర్నాథ్ అన్నారు. గురువారం తిరుపతి నుంచి విజయవాడ కనకదుర్గమ్మ గుడికి పాదయాత్రగా వస్తున్న వడ్డెర సంఘం నాయకులకు రాష్ట్ర వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి కుంచాల కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ సెంటర్లో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ రాజకీయ ప్రాధాన్యత శూన్యం అన్నారు. ఆధునిక యంత్రాల రాకతో వడ్డెరల జీవన స్థితిగ తులపై ప్రభావం పడిందని అన్నారు. వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచాల కృష్ణ కిషోర్ మాట్లాడుతూ ఆకలి చావులు అధికం అయ్యాయని, సామాజిక జీవనం పతనం అవుతుందని చెప్పారు. ఇప్పటికైనా సత్యపాల్ కమి టీని పునరుద్ధరించి కేంద్రానికి పంపిస్తే రిజర్వేషన్ అనేది సాధ్యమేనని అన్నారు. అనంతరం వడ్డెరల మహా పాదయాత్ర విజయవాడ కనకదుర్గమ్మ గుడికి చేరింది. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు తురక రామారావు, కుంచాలరాజు, కుంచాల శ్రీనివాస్, ఏడుకొండలు, మినుగా ఆంజనేయులు, చల్ల కోటేశ్వరరావు, ఉప్పు నాగరాజు, రాజేష్, ఉప్పు బాలరాజు, కుంచాల గంగరాజు, భక్తుల రాజేష్, శివరాత్రి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి శ్రీను, మల్లెల సాంబశివరావు, గోగుల శ్రీనివాస్, వేముల పద్మావతి, వేముల శివయ్య, బాల అంకమరాజు బృందం పాల్గొన్నారు.

నోటీసు

క్రాప్‌నోసిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు వారు వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు జారీచేసిన ఉత్తరువు తేది. 24-10-2015 ప్రకారం ఈ క్రింది 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువులను మీ ముందుకు తీసుకురావాలని కోరుకుంటున్నారు.

ఈ ఎరువులు కర్నాటకలో తయారు చేయబడతాయి. మరియు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలో మార్కెటింగ్ చేయబడతాయి. ఈ క్రింది ఎరువులు ఎరువుల నియంత్రణ క్రమం 1985 నోటిఫికేషన్ నెంబరు S.O. 4120 (E) తేది. 30-12-2017 ప్రకారం ఉంటాయి.

No	Brand	AI CONTENT
1.	NPK (19:19:19)	CROPTHETICS NARCOSS
2.	NPK (13:40:13)	CROPMASTER NPK
3.	NPK (20:20:20)	CROPTHETICS Norus
4.	NPK 0:28:28	CROPPHORUS 0:28:28
5.	Potassium Nitrate (13-0-45)	CROPMASTER NPK 13-0-45
6.	Mono-Potassium Phosphate (0-52-34)	CROPTHETICS Z MONO

Manufactured & Marketed by : Cropnosys India Pvt. Ltd. 9th Floor, Arliga NorthStar, Opposite Police Station (Beside RMZ Galleria Mall), Yehlahanka, Bangalore 560064. Karnataka.

బహిరంగ ప్రకటన

నాక్షయింటు పల్నాడుజిల్లా, చిలకలూరిపేట టౌను, పురుషోత్తమ పట్టణం, గోవిందు వీధి డోర్.నెం. 35-108 కాపురస్తురాలు గంధం శ్రీనివాసరావు గారి భార్య వెంకట శైల గారి సూచనలమేరకు తెలియజేయునది నాక్షయింటు డి.05-12-2023న ఉ॥గం॥ 11-00ని॥ల సమయంలో నాక్షయింటు చిలకలూరిపేట నుండి గుంటూరుకు ఆర్.టి.సి. బస్సులో ప్రయాణం చేయుచుండగా తన ఇంటి ... అనగా చిలకలూరిపేట టౌను, పురుషోత్తమ ... గ్రామ డి.నెం.248/1, బ్లాక్ నెం.35, ... 35-108లో చ.గ. 65లు స్థలము ... చెందిన ఒరిజినల్ లింకు విక్రయ ద.నెం.2673/ 1973 యస్.ఆర్.ఓ.చిలకలూరిపేట ... మెంట్‌ను పోగొట్టుకొని యున్నారు. కావున ... దొరికిన యెడల నాక్షయింటుకు గాని, ... అడ్రస్ నందు గాని అందజేయగలరని, ... సదరు దస్తావేజును దుర్వినియోగ ... నాక్షయింటు తీసుకొను చట్టపరమైన ... క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురు.

చాగంటి రఘురామి రెడ్డి, అడ్వకేట్
7/4 అరండల్‌పేట, గుంటూరు. సెల్: 9848365050

లింకు దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, సాయిబాబా నగర్, శ్రీ అనసూయ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.401రు, డోరు నెం.6-4-144రు కాపురస్తులు గుంటుపల్లి అంజనేయులు గారి కుమారుడు గుంటుపల్లి కృష్ణారావు (సెల్: 94405 40681) అను నేను నా పేరిటకు నల్లపాడు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావెజు నెం. 1512/2006 సకు లింకు దస్తావేజులలో ఒకటైన విక్రయ దస్తావేజు నెం. 1076/ 1989 ఒరిజినల్‌ను డి.22-12-2023న నా ఇంటి వద్ద నుండి నల్లపాడు సబ్ రిజిస్ట్రారు ఆఫీసుకు టూవీలర్‌పై వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

Union Bank of India — పెరవలి బ్రాంచి
పెరవలి, వేమూరు మండలం, బాపట్ల జిల్లా
ఫోన్: 8356804161.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణములు తీసుకొని ఉన్నారు. ఎన్ని నోటీసులు పంపినను ఋణము చెల్లించని కారణమున కొన్ని నోటీసులు తిరిగివచ్చిన కారణమున ఇందుమూలముగా బహిరంగ ప్రకటన చేయుటమేమనగా, ఈ క్రింది ఖాతాదారుల బంగారు నగలను డి.30-12-2023 శనివారం సాయంత్రం 4.00 గం॥లకు మా బ్రాంచి ఆవరణ యందు ...

	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు	...	...
1	041616540000743	...	...	37.00
2	041616540000740	...	...	10.100

FEDBANK FINANCIAL SERVICES LIMITED
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: కనాకియా వాల్‌స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్, చాకాల, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర-400093
స్వాధీనత ప్రకటన
తేది : 27/12/2023 సం/- అధీకృత అధికారి, ప్రదేశం : గుంటూరు జిల్లా ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

FEDBANK FINANCIAL SERVICES LIMITED
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: కనాకియా వాల్‌స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్, చాకాల, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర-400093
స్వాధీనత ప్రకటన
తేది : 27/12/2023 సం/- అధీకృత అధికారి, ప్రదేశం : గుంటూరు జిల్లా ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

FEDBANK FINANCIAL SERVICES LIMITED
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: కనాకియా వాల్‌స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్, చాకాల, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర-400093
స్వాధీనత ప్రకటన
తేది : 27/12/2023 సం/- అధీకృత అధికారి, ప్రదేశం : గుంటూరు జిల్లా ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

శ్రీ లలితా నర్సింగ్ హోమ్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ: వెల్లటూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ లలితా నర్సింగ్ హోమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక వెల్లటూరు రోడ్డులో శ్రీ లలితా నర్సింగ్ హోమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో వైసీపీ నాయకులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా నాగూర్ బాషా

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన షేక్ నాగూర్ బాషాను నియామకం చేసినట్లు నియోజకవర్గ ఇంచార్జ్ అట్లూరి విజయ్ కుమార్ తెలిపారు. స్థానిక ఎల్.వి.ఎస్. పంక్షన్ హాల్లో గురువారం జరిగిన విలేకరుల నాగూర్ బాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని పట్టణంలో బలోపేతం చేస్తానని, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావంతో పని చేస్తానని తెలిపారు.

వైభవంగా విగ్రహాల ఊరేగింపు

విశాలాంధ్ర-విజయపురి సౌత్: స్థానిక దేశవరపు క్యాంపు తండాలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రతిష్ఠించే శ్రీ మాతా జగదాంబ, సేవాలాల్ మహారాజ్, అభయాంజనేయ స్వామి విగ్రహాలను గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిపారు. భక్తులు కోలాటం చేస్తూ నృత్యాలతో గ్రామ పురవీధుల్లో విగ్రహాలను ఊరేగించారు.నేడు ఆయా విగ్రహాలను ఆలయం లో ప్రతిష్టించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టనున్నారు.

శిశుమందిర్ సందర్శించిన మధ్యప్రదేశ్ ఎంపీ

విశాలాంధ్ర-అమరావతి : అమరావతిలోని స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలను మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజ్యసభ సభ్యులు అజయ్ ప్రతాప్ సింగ్ సందర్శించారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ కలిగించడంలో శిశు మందిరాల కృషి ఎంతో అభినందనీయమన్నారు. శిశు మందిరాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో అదృష్టవంతులని శిశుమందిర్‌లో చదువుకున్న చిన్నారులు దేశభక్తితో క్రమశిక్షణతో మంచి పౌరులుగా ఎదుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు పులిపాటి వెంకట పవన్ కుమార్, ప్రధానోపాధ్యాయులు కోలా వెంకటేశ్వరరావు, పాఠశాల సభ్యులు గాజుల నరేంద్ర, నేరెళ్ల హనుమంతరావు, మద్దిదాత్రి నారాయణ, కోయ సురేష్, పలువురు పెద్దలు పాల్గొన్నారు.

అంశాలను పాఠశాలలో అమలు చేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలలో నేర్చుకొన్న అంశాలను ఉపాధ్యాయులంతా పాఠశాలలలో అమలు చేయాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పులిపాటి శ్రీనివాసరావు అన్నారు. శావల్యాపురం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని స్థానిక జడ్పీ పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఏఎంఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలలో టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ బోధన విధానాన్ని అనుసరించి విద్యార్థులు కనీస అభ్యసన స్థాయిని సాధించేలా కృషి చేయాలన్నారు. పాఠశాలలలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి ఉత్తీర్ణతలను సాధించేందుకు కృషి చేయాలని, ప్రణాళికాబద్ధంగా పాఠ్యాంశాలను సకాలంలో పూర్తిచేయాలని, విద్యార్థులు డెయిరీలు, నోట్పుస్తకాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. రానున్న పదవతరగతి పరీక్షలకు విద్యార్థులందరినీ పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసి మంచి ఫలితాలను రాబట్టాలని సూచించారు. కాంప్లెక్స్ చైర్మన్ బొడ్డపాటి విజయలక్ష్మి, రిసోర్స్ పర్సన్లు బి.రాజారమేష్. డి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడు కలు గురువారం ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా లింగంశెట్టి ఈశ్వరరావు, షేక్ ఉస్మాన్ మాట్లాడుతూ బ్రిటిష్ కబంద హస్తాల నుంచి విముక్తి చెందిన భారతదేశానికి కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టి 139 సంవత్స రాలు అయిందని తెలిపారు. ఆనాటి భారతదేశ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నుంచి మొన్నటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ వరకు భారతదేశాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపి భారతదేశ అభివృద్ధికి పాటుపడ్డారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉడా మాజీ అధ్యక్షులు వణుకూరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్‌మోహన్ రెడ్డి, లీగల్ సెల్ చైర్మన్ సుధీర్ బాబు, మోహనరావు, నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ సుభాని, బాబు రావు, షేక్ బాజి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బన్నీ, తాడికొండ మండలం అధ్యక్షులు గోపాలకృష్ణ, తెనాలి నాయకులు శివశంకర్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి శ్రీనివాస్, వసంత కుమార్, వార్డు ప్రెసిడెంట్ పరిసుద్ధరావు, అంకమ్మ రావు, పత్తిపాడు ఇంచార్జీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ జీఈఏ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా క్యాలెండర్-2024 ను జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. క్యాలెండర్ నందు ఉద్యోగులకు సాధారణ సెలవులు.. ఐచ్ఛిక సెలవులు పొందుపరచినట్లు ఏపీ జీఈఎ గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా పేర్కొన్నారు. ఈ క్యాలెండర్ ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణలో సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీముల్లా షాఖాదరి, సంయుక్త కార్యదర్శి కోటా సాహెబ్, రవికుమార్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎల్.పద్మావతి, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, నగర శాఖ సంయుక్త కార్యదర్శి లీలాబాయి, వారాహి డెంటల్ కేర్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-వినుకొండ: సమాన పనికి సమాన వేతనం కోరుతూ బుధవారం స్థానిక ఎమ్మెల్యేలకు వినతి పత్రాలను అందించే కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, ప్రజాసంఘాలతో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు గృహం వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో లేకపోవడంతో వారు రోడ్డుపై బైఠాయించారు. మూడు గంటల అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మనా యుడు తననివాసానికి వెళ్లేందుకు వచ్చారు. అంగన్వాడీల సమస్యలను వివరిస్తూ వినతి పత్రం ఇచ్చేందుకు ప్రజాసంఘాల నాయకులతో పాటు అంగన్వాడీలు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దురుసుగా ప్రవర్తిస్తూ వివిధ ప్రజా సంఘాల నాయకులను, అంగన్వాడిలను పరుష పదజాలంతో దూషిస్తూ వారిపై దాడికి చేసేందుకు తన అనుచరులకు పురమాయించారు. ఈ ఘటనలో ఓ దళిత అంగన్వాడీ కార్యకర్త ఎలిజిబెత్ ను గొంతు పట్టుకొని నొక్కడం, అడ్డొచ్చిన మరో ముస్లిం మైనారిటీ అంగన్వాడి హెల్పర్ షేక్ కరీమున్నికు పక్కకు నెట్టివేయడంతో గాయాలయ్యాయి. జరిగిన ఈ హఠాత్ పరిణామానికి పోలీసులు ఇరువర్గాలను బుజ్జగించి పంపించివేశారు. వారిపై దాడిని ఖండిస్తు టీడీపీ పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి పొట్లపాడు సాయిబా పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడుపై చర్యలు తీసుకోవాలని జరిగిన ఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి మహిళలపై దాడి చేసిన నిందితులను పట్టుకొని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దళిత, ముస్లిం మహిళలపై జరిగిన దాడిని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రజాసంఘాలు, ముస్లిం మైనారిటీ సంఘాలు, దళిత సంఘాలు, అన్ని కుల సంఘాలు, మేధావులు ముక్తకంఠంగా ఖండించాలని నిందితులపై కఠిన చర్యలు తీసుకునేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు తెలుగు యువత షేక్ జానీ , సోషల్ మీడియా ఫారుక్ టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు ఖాజా పాల్గొన్నారు.

పేటలో చరిత్ర తిరగరాసిన నాయకుడు ఎమ్మెల్యే గోపిరెడ్డి

విశాలాంధ్ర-నరసరావుపేట : నరసరావుపేట చరిత్ర గురించి చెప్పుకునే నాయకుడు నాయకుడు కాదు చరిత్ర తిరగరాసిన నాయకుడే నాయకుడు ఆ నాయకుడే నరసరా వుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మొన్న 16 వేల మెజార్టీతోను నిన్న 32 వేల మెజార్టీతోను రేపు 2024 ఎన్నికలలో 50 వేలు మెజార్టీతో గెలిపించుకోని హ్యాట్రిక్ కొట్టబోతున్న నాయకుడు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అని నరసరావుపేట నియోజకవర్గ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం నరసరావుపేట పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గంలో 2011 నుంచి ఇప్పటివరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ఏకైక నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ వృత్తిలో ఉంటూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని, వైఎస్ జగన్ వెంట ఉంటూ 2014లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి దీవెనలతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో 16 వేల మెజార్టీతో గెలుపొందారని అన్నారు. అక్కడ నుంచి 2019 ఎన్నికలలో 32 వేలు మెజార్టీ గెలుపు పొందారని నియోజకవర్గ ప్రజల నమ్మకంతో అతనిపై ఉన్న మమకారంతో మంచి మెజార్టీతో గెలిపించుకున్నారని అన్నారు. 2024 ఎన్నికలలో మూడవ సారి హ్యాట్రిక్ కొట్టి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గిఫ్ట్‌గా అందిస్తామని అన్నారు. నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. రూ.2,194 కోట్లతో నరసరావుపేట నియోజకవర్గం అభివృద్ధి చేసిన నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అని అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా గోపిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ స్వామి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వరరావు, నరసరావుపేట జడ్పీటీసీ చిట్టిబాబు, రొంపిచర్ల ఎంపీపీ గడ్డం వెంకట్రావు, రొంపిచర్ల యార్డ్ చైర్మన్ బత్తుల రామకృష్ణ, ఎన్‌కే ఆంజనేయులు, సర్పంచ్ ఉత్తమ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జనసేన పార్టీ రీజినల్ కన్వీనర్ రమేష్ కుమార్

విశాలాంధ్ర-నరసరావుపేట : జాతీయ జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రీజనల్ కన్వీనర్‌గా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ గోదా రమేష్ కుమార్‌ను జాతీయ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.పవన్ కళ్యాణ్ నియమించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎన్నికలలో 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో జాతీయ జనసేన పార్టీ అభ్యర్థులను బరిలోకి దించుతాం, నా మీద నమ్మకం ఉంచి నన్ను రాష్ట్ర రీజనల్ కన్వీనర్‌గా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించిన జాతీయ జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డి.నాగేశ్వరావుకు, రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదములు తెలిపారు. పార్టీకి ఏ రాజకీయ పార్టీతో పొత్తులేదు. ఏ పార్టీకి మద్దతు తెలుపదు. ఒంటరిగానే ఎన్నికలలో పోటీ చేస్తామని, ఇప్పటికే తెలంగాణాలో బకెట్ గుర్తుతో పోటీ చేశామని, గాజు గ్లాసు గుర్తును జాతీయ జనసేన పార్టీకి ఇవ్వాలని భారత ఎన్నికల కమీషన్‌ను కోరామన్నారు. గాజు గ్లాసు గుర్తు జాతీయ జనసేన పార్టీకి భారత ఎన్నికల సంఘం కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ జనసేన పార్టీ మ్యానిఫెస్టోలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఆయా ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న జర్నలిస్టులందరికీ నెలకు రూ.20 వేల గౌరవ వేతనం అందిస్తామని తెలియజేశారు. పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ చేయకుండా అడ్డుకుంటామని అన్నారు. అమరావతి రాజధానిని తరలించకుండా కాపాడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేణు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అపూర్వ గ్రంథకర్త లంకా సూర్య నారాయణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అమూల్యమైన అపురూప గ్రంథాలను వేలాదిగా సేకరించిన అపూర్వ గ్రంథకర్త లంకా సూర్యనారాయణ అని జీఎస్టీ సెంట్రల్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి కొనియాడారు. ఈ మేరకు గురువారం స్థానిక బృందావన గార్డెన్స్‌లో ఉన్న గ్రంథాలయాన్ని సాధు నరసింహారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అన్నమయ్య గ్రంథాలయ వ్యవస్థాపకులు, కళారత్న లంకా సూర్యనారాయణ, వారి సిబ్బంది సాధు నరసింహారెడ్డికి సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. అనంతరం గ్రంథాలయంలోని ప్రతి విభాగానికి సంబంధించిన పుస్తకాలను ఆయన పరిశీలించారు. గ్రంథాలయ ప్రాముఖ్యత, ప్రాధాన్యతను సాధు నరసింహారెడ్డికి వివరించారు. కమిషనర్ సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ లంకా సూర్య నారాయణ సేకరించిన పుస్తక విజ్ఞాన బాండాగారమే అన్నమయ్య గ్రంథాలయం అని అన్నారు. జనపయోగం కోసం ఎన్నో గ్రంథాలు, కావ్యాలు, పురాణాలు, శాస్త్రాలు, సాహిత్యాలు, వేదాంతాలు ఎన్నో ఉత్తమ జాతి పత్రికలు సేకరించిన సూర్య నారాయణ తమ శాఖ ఉద్యోగి కావడం తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు. మన సంస్కృతీ, సాంప్రదాయాలను భావితరాలకు పుస్తకాల ద్వారా వ్యాపింపచేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం గ్రంథాలయ పాఠకులతో కమిషనర్ వివిధ పుస్తకాలకు సంబంధించిన అంశాలుపై చర్చించారు. లంకా సూర్యనారాయణ కమిషనర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి సీతారామయ్య చౌదరి, లంకా విజయసారధి, లైబ్రేరియన్ సుభాషిణి, కాకర్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

భగవద్గీత ఆలోచనలు మానసిక ఒత్తిడిని అధిగమిస్తాయి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆరోగ్యకరమైన మనసుని పెంపొందించుకోవడం ద్వారా అర్థవంతమైన జీవితాన్ని గడపడంలో భగవద్గీత భావనలు, ఆలోచనలు అద్భుతమైన మార్గదర్శకంగా పని చేస్తాయని కాటూరి మెడికల్ కళాశాల మానసిక వైద్య విభాగాధిపతి, ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కోట సురేష్ కుమార్ అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలంలో 'భగవద్గీత ద్వారా మానసిక ఆరోగ్యం' అనే అంశంపై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా సభ జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ క్షణక్షణం ప్రలోభ పెట్టే సుఖ దుఃఖాలు, అశాంతి, ఆదుర్దా, తెలియని ఆందోళన ఇంద్రియాల వెంట పరిగెడుతూ స్థిరమైన బుద్ధిని ప్రదర్శించలేక, సుఖ శాంతుల్ని పోగొట్టుకుంటున్నారో.. పొందుతున్నారో తెలియని అయోమయ స్థితిలో ఉన్న నేటి సమాజానికి భగవద్గీత పారాయణమే పరిష్కార మార్గమన్నారు. ఒత్తిడితో కూడిన పరిస్థితులు ఉన్న వారికి... నియంత్రణ లేని విషయాల గురించి ఆందోళన చెందుతున్న వారికి భగవద్గీత ఆలోచనలు వారి సమస్యలు అధిగమించడానికి ఉపయోగపడతాయని ఎన్నో సంఘటనలు ఉదాహరణలు తెలియజేస్తున్నాయన్నారు. మనసు ఆరోగ్యంగా ఉండాలంటే ఎవరికివారు వేరే వారితో తనను పోల్చుకోకుండా వారి స్వభావానికి అనుగుణంగా జీవిస్తే మానసిక స్థిరత్వం లభిస్తుందని చెప్పారు. గీత సర్టిఫైడ్ కోర్సు పూర్తి చేసిన రామలక్ష్మి మాట్లాడుతూ ఏ సమస్యా లేకుండా చేసుకోవటం..ఇతరులకు సహాయపడటం..అందరూ సంతోషంగా ఉండేలా చేయడం సామాజిక, వృత్తి, కుటుంబ ధర్మాలను జయప్రదంగా నిర్వర్తించడం భగవత్ గీత ద్వారానే సాధ్యమన్నారు. ఏవీ సాయిరాం, చల్లా అంజిరెడ్డి, సీహెచ్.బాల సుబ్రమణ్యం, డాక్టర్ రవిచంద్రలు భగవత్ గీత నేటి సమస్యలన్నిటికీ పరిష్కార మార్గమని తెలియజేశారు. తొలుత డాక్టర్ సురేష్ కుమార్ గారి దంపతులను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.

పాఠశాల తనిఖీ చేసిన డీఈవో

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలోని నిడుబ్రోలు జడ్పీ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారిణి పి. శైలజ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులు పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని ఏజెన్సీ వారికి సూచించారు. ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఎంఈఓ రుద్రపాటి శోభాచంద్, హెచ్ఎం శివలీల పాల్గొన్నారు.

వంగవీటి కాంస్య విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-మాచర్ల: కాపుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం కళ్యాణ మండపం నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపుల అభివృద్ధి సీఎం జగన్ తోనే సాధ్యమన్నారు. నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులను కేవలం ఓటు బ్యాంకు గానే చూశాడన్నారు. జగన్ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారన్నారు. ఒకవైపు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ, సంక్షేమ పథకాలను నూరు శాతం అమలుపరిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. జగన్ పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్ర ప్రజలంతా సీఎం జగన్ పక్షాన ఉన్నారన్నారు. ఓర్వలేకనే చంద్రబాబు అధికార పార్టీపై తప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అనంతరం పార్కు సెంటర్లో ఏర్పాటు చేసిన కాపు నాయకులు స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముందుగా రంగా విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో శ్రీనివాస శర్మ, కొమ్మారెడ్డి చలమారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, మాజీ చైర్మన్ లు తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, గట్ల కోటిరెడ్డి, పోలా శ్రీనివాసరావు, ఉప్పలపాడు జానీ, పోలూరి నరసింహారావు, రాధా-రంగా మిత్ర మండలి రాష్ట్ర అధ్యక్షులు వంగవీటి నరేంద్ర నాయుడు, ఎరబోతుల శ్రీనివాసరావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, నాసర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికార దర్పమే.. అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర-పెదకూరపాడు: గత నాలుగున్నరేళ్లగా వైసీపీ నాయకులు రాష్ట్రంలో అధికార దర్పం తప్పనిచ్చి అభివృద్ధి చేసింది శూన్యమని, ఎక్కడ చూసినా అడుగడుగునా అవినీతి మయమైందని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. నియోజవర్గంలో పలు గ్రామాలలో ఆయన పర్యటించి ప్రభుత్వంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. పెదకూరపాడు నియోజవర్గంలో ఏ రహదారి చూసినా గోతుల మయంగా మారిందని రహదారులు వేయడంలో లేని శ్రద్ధ అక్రమ ఇసుక తవ్వకాలపై మాత్రం పెట్టారని విమర్శించారు. కొండల్లా ఉన్న ఇసుకను కరిగించి జేబులు నింపుకుంటున్న నాయకులు ప్రజా అవసరాలమీద మాత్రం దృష్టి పెట్టడంలో పూర్తిగా విఫలయ్యారు. ఎన్జీటీ ఆదేశాలను సైతం లెక్క చేయకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు చేసిన చరిత్ర ఈ వైసీపీ నాయకులదన్నారు. అవినీతి పునాదులపై పుట్టిన పార్టీలో ఉండి, ఎదుటివారిపై విమర్శలు చేయయడం విడ్డూరంగా ఉందన్నారు. అభివృద్ధి ఊసే లేకుండా చేసిన నాయకులు ఇప్పుడు ఎన్నికల ముందు హంగామా సృష్టించి గెలుపుకోసం తహతహలాడుతున్నారని ప్రజలు జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలన్నారు. నియోజకర్గంలో అరకొర వేసిన రహదారులు కూడా అవినీతి కారణంగా నాణ్యతా లోపంతో ఉండటంతో మూణ్ణాళ్ల ముచ్చగా మిగిలిపోతున్నాయి. నెలల వ్యవధిలోనే రహదారులు ఛిద్రమవుతున్నాయి. వీటికి కారణం నాణ్యతా లోపమే కదా అంటూ ప్రశ్నించారు. సంక్షేమం ముసుగులో ప్రజలను ఏమార్చి అవినీతికి పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. వైసీపీ నాయకులకు నియోజవర్గాలలో తిరిగే అర్హత కూడా లేదన్నారు. రాష్ట్రంలో వైసీపీ పని అయిపోయిందని ప్రజలు గుర్తించారని అందుకే చంద్రబాబు నాయకత్వం కావాలని గొంతెతున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మళ్లీ ఈ రాష్ట్రం గాడిన పడుతుందన్నారు.

జీజీహెచ్‌లో విజయవంతంగా గుండె ఆపరేషన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుండె సమస్యలతో బాధపడే పేషంట్‌లకు గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రిలో ఉచితంగా గుండె ఆపరేషన్లు చేస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఆసుపత్రిలో సిటివియస్ వార్డులో పేషంట్ అంకమ్మరావు గుండె ఆపరేషన్ విజయవం తంగా చేసి డిశ్చార్జ్ అవుతున్న సందర్భంగా ఆయన ఆపరేషన్ జరిగిన వివరాలను ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రి కార్డియో థొరాసిక్ వైద్య బృందం కలిసి మందపాడు గ్రామానికి చెందిన దేవరకొండ అంకమ్మరావుకు గుండె ఆపరేషన్ విజయవంతంగా చేసినట్లు చెప్పారు. డిసెంబర్ 1వ తేదీన మేడికొండూరు మండలం మంద పాడు గ్రామానికి చెందిన అంకమ్మరావు గుండె నొప్పితో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా వెంటనే గుంటూరు జీజీహెచ్‌కు పంపించారు. అదేరోజు గుండె వైద్య నిపుణులు పేషంట్‌ను ఆసుపత్రిలో చేర్పించి వైద్య పరీక్షలు చేశారు. పేషంట్‌కు వెంటనే యాంజియోగ్రామ్ చేసిన తర్వాతనే కార్డియో థొరాసిక్ వార్డుకు పంపించారని ఆయన తెలిపారు. డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే సారధ్యంలో డాక్టర్ మోతిలాల్ ఒరా, డాక్టర్ కుప్పుస్వామి, డాక్టర్ ప్రమోద, డాక్టర్ యోగి సుందరరావు, మత్తు వైద్యులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ పోలయ్య, డాక్టర్ రామరాజు బృందం ఈ నెల 19 వ తేదీన ఆపరేషన్ చేసినట్లు తెలిపారు. ఆ పేషంట్‌కు గుండెకు సంబంధించిన రక్తనాళాలు మూసుకునిపోయి ఉండటాన్ని వైద్యులు గుర్తించి కాళ్ళలో ఉన్న రక్తనాళాలను తీసి గుండెకు అమర్చి(బైపాస్ ఆపరేషన్)శస్త్ర చికిత్స చేసినట్లు ఆయన చెప్పారు. ఈ ఆపరేషన్ లో గుండె నిలుపుదల చెయ్యకుండానే కదులుతున్న గుండె పైనే రక్తనాళాలను అమర్చడం గొప్ప విషయమని ఆయన చెప్పారు. పేషంట్ ఆరోగ్యంగా ఉండటంతో డిశ్చార్జి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆపరేషన్ విజయవంతం చేసిన వైద్య బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని పాల్గొన్నారు.

ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో జనవరి 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య తెలిపారు. ఈ టోర్నమెంట్ విశేషాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను నియోజకవర్గ తెలుగుయువత ఆధ్వర్యంలో గురువారం టీడీపీ కార్యాలయం, ఎమ్మెస్సెస్ భవన్‌లో టీడీపీ నాయకులు ఆవిష్కరించారు. ఆసక్తిగల క్రీడాకారులు జనవరి 4వ తేదీ లోపు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. మరెన్ని వివరాలకు 98664 83147, 83676 08888 నెంబర్లకు కాల్ చేసి టోర్నమెంట్ కు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చన్నారు.మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని యువకులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని నందం అబద్దయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, తోట పార్థసారథి, జవ్వాది కిరణ్ చంద్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ వజ్రోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘాన్ని స్థాపించి 75 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా కర్నూలులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు జనవరి 12, 13 తేదీలలో జరగనున్న వజ్రోత్సవ వేడుకలలో ఎస్టీయూ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రముట్ల వెంకటరత్నం పిలుపునిచ్చారు. స్థానిక ఎంఆర్సీ కార్యాలయంలో ఎంఈవోలు మద్దిగుంట్ల సాంబశివరావు, పుసులూరి లలితాకుమారీల చేతుల మీదుగా వజ్రోత్సవ వేడుకల గోడ ప్రతులను గురువారం ఆవిష్కరించారు. వెంకటరత్నం మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే స్థాపించబడిన పురాతనమైన సంఘం ఎస్టీయూ అని, దీనినుంచే అనేక సంఘాలు ఉద్భవించాయన్నారు. ఎస్టీయూ జిల్లా కౌన్సిలర్ నిర్మల మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి సంక్షేమం కోసం ఎస్టీయూ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలోఎస్టీయూ మండలాధ్యక్షులు బిళ్ళ రాజారమేష్, ఉపాధ్యాయులు డాక్టర్ విమలకుమారి, సువర్చల, విజయలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-దుర్గి : అప్పుల బాధతో ఓ రైతు గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలో గురువారం జరిగింది. సంఘటనకు సంబంధించి ఎస్సై ఎం.శివ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చల్లా వెంకటేశ్వరరావు(33) తనకు ఉన్న 3 ఎకరాలతోపాటు మరో 4 ఎకరాలు పొలం కౌలుకు తీసుకుని కంది పంట సాగు చేశాడు. పంట దిగుబడి రాకపోవడంతో నష్టం వచ్చింది. దానికి తోడు అప్పు చేసి ఇల్లు కట్టాడు. అప్పు ఎలా తీర్చాలని మనస్థాపం చెంది, అప్పు తీర్చలేమని బాధతో పొలానికి వెళ్ళి గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడాడు. మృతునికి భార్య ఆదిలక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహానికి గ్రామ రెవిన్యూ అధికారి సునీత పంచనామా చేసి మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కంది కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-దుర్గి : కంది కొనుగోలు కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కంది పంట కొనుగోలుపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వారు కంది పంటకు క్వింటాలకు రూ.7 వేలు మద్దతు ధర కల్పించిందన్నారు. బోనస్‌గా రూ.500లు ప్రకటించారని చెప్పారు. ప్రభుత్వ పథకాలు డ్రిప్, స్ప్రింకర్లు సబ్సిడీ మీద రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ మాట్లాడుతూ కంది పంట దిగుబడులు పెంచాలని, పంట విస్తీరణం పెరగాలని అన్నారు. వ్యవసాయాధికారి వై.అమీర్ రెడ్డి మాట్లాడుతూ కంది పంటలలో వచ్చే చీడపీడలు, సస్యరక్షణ, మెళకువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల యార్డు చైర్మన్ టి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ కె.సమతావాణి, సర్పంచ్‌లు, రైతు భరోసా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గంగినేని ఫౌండేషన్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-శావల్యాపురం: ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న పేద విద్యార్థులకు గంగినేని ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా పశుగణాభివృద్ధి శాఖ చైర్మన్ లగడపాటి వెంకట్రావు అన్నారు. మండలంలోని వేల్పూరు, మతుకుమల్లి, పోట్లూరు జడ్పీ పాఠశాలలోని 140 మంది పదవతరగతి విద్యార్థులకు రానున్న కామన్ పరీక్షలలో మంచిఫలితాలు సాధించేందుకు ఉపకరించే ఎస్ఎస్సీ మోడల్ పేపర్ బుక్లెట్లను గురువారం పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధినేత గంగినేని రాఘవ మాట్లాడుతూ పోట్లూరులో 52 మంది, వేల్పూరులో 66 మంది, మతుకుమల్లిలో 22 మంది విద్యార్థులకు బుక్లెట్లు పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని విడిచి బాగా సన్నద్ధమై మంచి ఫలితాలు సాధించాలన్నారు. ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించేందుకు గంగినేని ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ముఖ్యఅతిథులు కేవీఆర్ మోహన్ చంద్, గోవిందయ్య, ముండ్రు హనుమంతరావు, చింతా గంగయ్య పాఠశాల హెచ్ఎంలు అన్నపూర్ణమ్మ, సుభానీ, ఇన్చార్జి హెచ్ఎం రత్నమాలతి, పిఈటి కాకుమాను రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-పొన్నూరు : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెండవ ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమయ్యాయి. అంబేద్కర్ యూత్ పాత వారి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ పోటీలను పట్టణ ఎస్ఐ హుషీమ్ ప్రారంభించారు. ఈ పోటీలు మొత్తం మూడు రోజులు నిర్వహించనున్నారు. మొదటి బహుమతి రూ.40 వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు, మూడవ బహుమతి రూ.20 వేలు, నాల్గవ బహుమతి రూ.15 వేలు, ఐదవ బహుమతి రూ.10 వేలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 40 టీములు పాల్గొననున్నాయన్నారు. ఈ నెల 30న శనివారం బహుమతి ప్రదానం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు **గోరంట్ల కోటేశ్వరరావు**, S/o. **యోగయ్య**, R/O. మురికిపూడి గ్రామం, చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా అను వారినుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు మురికిపూడి గ్రామ సర్వే **నం.517 నందు 89.44 చ.గ.లలో** డోర్ నం.3-154 గల R.C.C డాబా ఇంటి యొక్క లింక్ దస్తావేజు చిలకలూరిపేట సబ్-రిజిస్ట్రార్ **నం.957/2001 తేది.16.04.2001**ను ఫొటోస్టాట్ కాపీలు పొందుటకు తీసుకెళ్ళు క్రమములో గురజాల పట్టణంలోని బస్-స్టాండ్ సెంటర్ సందు **ది.11.12.2023** న పోగొట్టుకోవడమైనది, మా క్లయింటు సదరు దస్తావేజును ఎంత వెతికిననూ దొరికియుండలేదు. కావున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పై చెప్పబడిన విక్రయ దస్తావేజు నం. **957/2001 తేది. 16.04.2001** ఎవరికైన దొరికిన యెడల ఈ నోటీసు తేది నుండి ఏడు రోజులలోపు నా క్లయింటును వారి మొబైల్ **(9502190644)** ద్వారా సంప్రదించికాని లేక ఈ క్రింది చిరునామాలో సంప్రదించి అయిన ఇవ్వవలసిందిగా కోరడమైనది.

సయ్యద్ మహమ్మద్ ఖాసీమ్, అడ్వకేట్,
కొత్తపేట, వినుకొండ.
సెల్: 9030214799.

ఇష్టంగా చదివితే అత్యుత్తమ ఫలితాలు

విశాలాంధ్ర - బల్లి కురవ : విద్యార్థిని విద్యార్థులు ఇష్టం గా చదివితే ఎంత కష్టతరమైన విద్య ను కూడా సులభంగా అర్థం చేసుకోవచ్చని తద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బివి కృష్ణారెడ్డి అన్నారు.గురువారం మండలంలోని కొప్పెరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూచేపల్లి సుబ్బారెడ్డి వెంకాయమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ వారి సహకారంతో 33 మంది 10వ తరగతి తెలుగు మీడియం విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ కృష్ణారెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చి దిద్దారన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయడంతో పాటు అనుభవం కలిగిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే విద్యార్థులకు సులభతర రీతిలో విద్యను బోధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురంశెట్టి శ్రీనివాస రావు, స్కూల్ చైర్మన్ దమ్ము అంజయ్య,జంపు హరిబాబు,జ్యోతి రోశయ్య,పూర్వవిద్యార్థి షేక్ జాన్ బాషా,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా.. అందరి ఆట

విశాలాంధ్ర - చీరాల రూరల్ : గ్రామస్థాయి నుంచి అత్యుత్తమ ఆట

గాళ్లను వెలికి తీసేం దుకు అడుదాం ఆంధ్ర కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని వైకాపా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. మండలంలోని తోటవారిపాలెం గ్రామ పంచాయతీలో అడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చీరాల విఆర్ఎస్ అండ్ వైఆర్ ఎన్ కాలేజ్ లో క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలు సంబరాలలాగా జరుగుతున్నాయని అన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లను వెలికి తీసేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ ఇమ్రాన్, బుద్దాపు డేవిడ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భలే మంచి రోజు సాంస్కృతిక మేళా

విశాలాంధ్ర - చీరాల : 2024 నూతన సంవత్సరం సందర్భంగా ఆనం దం, ఆలోచన, విజ్ఞానం, సామాజిక చైతన్యం అంశాలతో మేళవించి భలే మంచి రోజు పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. జన విజ్ఞాన వేదిక సాంస్కృతి విభాగం సౌజన్యంతో ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక,సీనియర్ సిటిజన్స్ ప్రజానాట్యమండలి అభ్యుదయ భావాల వేదిక, ఝాన్సీ రాణి కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరం రానున్న సందర్భంగా గురువారం చీరాలలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ భలే మంచి రోజుకార్యక్రమాలు చీరాల,వేటపాలెం, చినగంజాం వెదుళ్ళపల్లి, పెదనందిపాడు,కాకుమాను పెదనందిపాడు,బాపట్ల, కర్లపాలెం, పీవీపాలెం, చెరుకుపల్లి మండలాల్లో జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె హరిహరరావు, అసోసియేషన్ కార్యదర్శి ఏ రామారావు, అభ్యుదయ భావాల వేదిక నిర్వాహకులు బక్క జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర, తెనాలి : 17వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మెలో భాగంగా ఐద్వా కమిటీ నాయకులు వారి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఐద్వా కమిటీ నాయకులు ఎస్.రాజ్యలక్ష్మి, వై.ఈశ్వరిలు మాట్లాడుతూ బాలింతలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మెను విరమింపచేయాలని కోరారు. ఇంటర్మీడియట్ బోర్డు విద్యాశాఖ పెన్షనర్స్ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. తమ కోర్కెలను తెలియజేస్తూ ముఖ్యమంత్రికి పోస్ట్‌కార్డులు వ్రాసి పంపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, చింపయ్య, సుభాస్‌చంద్రబోస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చెవ్వులో పువ్వుతో కార్మికుల నిరసన

విశాలాంధ్ర-తాడేపల్లి : మున్సిపల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంటు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె మూడో రోజుకు చేరుకుంది. పారిశుధ్య కార్మికులు సమ్మె వలన పట్టణంలో పారిశుధ్య పనులు అటకెక్కాయి. తాడేపల్లి పట్టణం, రూరల్ గ్రామాల్లో ఉన్న కార్మికులు ఉదయం నుంచి సమ్మె చేసి పట్టణంలోని మున్సిపల్ జోనల్ కార్యాలయం వద్ద చేరుకుని చెవ్వులో పువ్వు పెట్టుకుని నిరసన తెలిపారు. ఏపీ రైతు సంఘం నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి ఈ సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, నీటి సరఫరా, వీధి లైట్లు, యూజీడీ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సీపీఎం పట్టణ కార్యదర్శి బూరుగ, సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సీఐటీయూ నాయకులు కొట్టె కరుణాకరరావు తదితరులు మద్దతు తెలిపారు. ఈ సమ్మెకు కె.వెంగమ్మ, జి.కొండయ్య, ఎం.కామాక్షి, జె.రాంబాబు, నాని తదితరులు నాయకత్వం వహించారు.

సీఎంకు పోస్టుకార్డులు పంపిన అంగన్వాడీలు

విశాలాంధ్ర-తాడేపల్లి: అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేలు, రిటైర్డ్ బెనిఫిట్స్, పెన్షన్ మొదలైన సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె గురువారం 17వ రోజుకు చేరుకుంది. తాడేపల్లి మండలం కేంద్రం నులకపేట తాసిల్దార్ కార్యాలయం సమ్మె శిబిరం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి సామూహికంగా పోస్టు కార్డులు వ్రాసి పంపించారు.

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

శిక్షణ శిబిరానికి హాజరైన శాఖా కార్యదర్శులు, కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాలు

ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దాం

జల్లి విల్సన్, ఓబులేసు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్ తెలిపారు. సీపీఐ జిల్లా స్థాయి శాఖా కార్యదర్శుల శిక్షణ శిబిరం గురువారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యాలయం వద్ద జల్లి విల్సన్ సీపీఐ జెండాను ఆవిష్కరించి పట్టణంలో ర్యాలీగా సమావేశం వద్దకు చేరుకున్నారు. అనంతరం జల్లి విల్సన్, ఓబులేసులు పార్టీ నాయకత్వానికి రాజకీయ పరిస్థితులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ప్రజా నాట్యమండలి విప్లవ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు జేబీ శ్రీధర్, బత్తుల శ్యామ్యూల్, కేఎల్డీ ప్రసాద్, బావిరెడ్డి ప్రభాకర్,వల్లెపు నరసింహం, కన్నెగంటి రమేష్, అద్దంకి నాగేశ్వరావు, చిరమల ప్రకాశ్‌బాబు, తుమ్మల పూర్ణచంద్ర శేఖర్, జె.రత్నకుమారి, షేక్ షంషున్‌బీ, ముత్తిరెడ్డి శ్రీనివాస్, షేక్ కరముల్లా, శవనం హరిబాబురెడ్డి, షేక్ కాలేషగారి ఖాదర్‌బాషా, మల్లెల ఏసోబు, గర్నెపూడి ప్రసాద్, పొదిలి శ్రీమన్నారాయణ, గెల్లా వెంకటప్పయ్య, కోలా వీరాంజనేయులు, పడమటి భిక్షాలు, షేక్ సుభానీ, మొగిలి వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, పొట్లూరి రామాంజమ్మ, ముత్యాల గృహలక్ష్మి, ఏటగిరి శ్రీనివాస్, నిమ్మల చినప్పయ్య తదితరులున్నారు.

విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ఉపాధి హామీ పనులను అనుబంధ శాఖల ద్వారా విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలుపై సమన్వయ కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో జరిగింది. ఉపాధి హామీ పథకం పనుల ద్వారా కూలీలందరికీ జీవనోపాధి కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అదే క్రమంలో సహజ వనరులు సంరక్షించుకునేలా అభివృద్ధి కార్యక్రమాల వైపు దృష్టి సారించాలన్నారు. 19 మండలాల్లో ఒక ఎకరా విస్తీర్ణంలోని చెరువులన్నింటినీ అమృత్ సరోవర్ కింద అభివృద్ధి చేయాలన్నారు. అర ఎకరా విస్తీర్ణంలోని చెరువులను మినీ అమృత్ సరోవర్ కిందకు మార్చాలన్నారు. మండలానికి 500ఇంకుడు గుంతల చొప్పున 19 మండలాలలో ఇంకుడు గుంతలు తీయించాలన్నారు. ఇందుకోసం రైతులను గుర్తించాలన్నారు. మండలానికి కనీసం 200 ఎకరాలు చొప్పున ఉద్యాన పంటలు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 50 శాతం ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. పట్టు సాగు అభివృద్ధి కోసం మల్బరీ తోటలను పెంచాలన్నారు. సాగునీటి కాలువల వెంట మొక్కలు నాటే కార్యక్రమానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అటవీ సంపద వృద్ధి కోసం మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాడిగేదెల ద్వారా గ్రామీణ ప్రాంత వాసులకు ఆదాయం పెరగడానికి ఉపాధి పనుల ద్వారా షెడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఇందులో 50 శాతం లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాలతో ఉపాధి పనులు సమన్వయంతో చేపట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ బి అర్జున్ రావు, జల వనరులశాఖ అధికారి మురళీకృష్ణ, వ్యవసాయశాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ హనుమంతరావు, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళలకు రక్షణ, ఆర్థికాభివృద్ధి: వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : టీడీపీ అధికారంలో ఉంటే మహిళలకు రక్షణ ఆర్థికాభివృద్ధి సాధ్యమని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వెంగళ విహార్, బాపట్ల మండలం స్టువార్టుపురం గ్రామంలో పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్‌కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్వర్ణ యుగం రావాలంటే తెలుగుదేశంపార్టీతోనే సాధ్యం మన్నారు. నా తోబుట్టువుగా అక్కా చెల్లిగా భావించి పసుపు కుంకుమ ఇచ్చి మీ ఆశీస్సులు కోసం వచ్చానని నన్ను ఆశీర్వదించి ఆదరిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు, డ్వాక్రా రుణాలు అమలు చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా శక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, విజన్ నేడు చాలా అవసరం అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మన బిడ్డల భవిష్యత్తు బాగుంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కరెంట్ చార్జీలు, చెత్త పన్ను వేయడంతో పాటు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని ఓటు తోనే వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల సంపూర్ణ మద్దతుతో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. అరాచక వైసీపీ ప్రభుత్వం నిలిపేసిన అన్న క్యాంటీన్‌లను, సంక్షేమ పథకాలు అన్నింటినీ తిరిగి అందిస్తామని ప్రజలకు భరోసా ఇస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బాపట్ల పట్టణంను అన్నివిధాలా అభివృద్ధి చేసే బాధ్యత తనదని నరేంద్ర వర్మ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - చీరాల : స్వాతంత్ర్య పోరాటం నుండి అఖండ భారతావని నిర్మాణం జరిగే వరకు ప్రతి భారతీయుడి గుండెల్లో నిలచిన పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దేవరపల్లి రంగారావు అన్నారు.గురువారం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చైతన్య మనో వికాస కేంద్రం విఠల్ నగర్ నందు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దేవరపల్లి రంగారావు ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి రంగారావు మాట్లాడుతూ చిన్న చిన్న సంస్థానాలుగా విడిపోయిన భారత్‌ను స్వాతంత్ర్యం తరువాత అఖండ భారతవనిగా కాంగ్రెస్ పార్టీ తీర్చిదిద్దిందన్నారు.దేశాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని,కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని బీజేపీ పాలకులు అమ్ముకుంటున్నారని అన్నారు. బీజేపీ పాలనలో మతాల మధ్య చిచ్చుపెడుతూ మనుషులను విభజిస్తున్నారని, కాంగ్రెస్ పాలనలో భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఐక్య భారతదేశం నిర్మించారన్నారు. దేశాభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని,నేటి యువత దేశ భవిష్యత్తు కోసం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన అధ్యక్షులు పేర్లి బుజ్జిరాజు,మండల అధ్యక్షులు యర్రకుల శ్రీనివాసరావు, వేటపాలెం మండల అధ్యక్షులు యెనుముల సూర్య ప్రదీప్, కర్రెద్దుల సురేష్, చీరాల పట్టణ అధ్యక్షులు బండ్లమూడి విజయ్ కుమార్, పీటర్ రమేష్,మేరిగ రమేష్ బాబు,షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ మేలుకోరేది కాంగ్రెస్ మాత్రమే

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మైనార్టీల మేలు కోరేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు పఠాన్ రాజేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పఠాన్ రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మౌజన్,ఇమామ్, కాజీలకు నెలకు దాదాపు రూ. 12 వేల గౌరవ వేతనం ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశానని తెలిపారు. అదేవిధంగా నాలుగువేల కోట్ల బడ్జెట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకం అని పేర్కొన్నారు. పక్క రాష్ట్ర ప్రభుత్వాలు మైనారిటీలను ఎంతో గౌరవిస్తూ మైనారిటీలను అందరితో సరి సమానంగా చూస్తూ ఉంటే మన ఆంధ్రప్రదేశ్లో జగన్ ప్రభుత్వంలో మైనారిటీలను నిట్ట నిలువ ముంచారని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ముస్లిం సోదర సోదరీమణులకు షాదీ తోఫా కింద రూ. 50 వేలు ఇస్తుంటే ముస్లింలకు షాదీ తోఫా కింద లక్ష రూపాయలు ఇస్తానని పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి హామీలు ఇచ్చి లక్ష రూపాయలు ఇవ్వకపోగా 50 వేలను కూడా ఇవ్వకపోవడం ఎంతో శోచనీయమని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే ఏర్పడాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరిని కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా చూసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అనే అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఎదురుచూస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీని,రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజ్‌హుద్దిన్,నజీర్ హుసేన్, ఆమన్ ఉల్లా బేగ్, ముజీబుర్ రెహమాన్, జిలాని, బుజ్జి, కర్రిమూల్లా, నక్కల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లోనూ అంబేద్కర్ చిత్రపటాలు ఆవిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : జనవరి 19 తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవాడలో ఆవిష్కరిస్తున్నందున అన్ని మండలాలలో అంబేద్కర్ చిత్రపటాలను ఆవిష్కరించాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలు తీరుపై ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సంక్షేమ పథకాల అమలుపై గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి అన్ని శాఖల జిల్లా అధికారులతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వై.ఎస్.ఆర్. పింఛన్ కానుక, వై.ఎస్.ఆర్. ఆసరా, వై.ఎస్.ఆర్. చేయూత పథకాలను జిల్లాలో అట్టహాసంగా ప్రారంభించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. వై.ఎస్.ఆర్.పింఛన్ కానుక రూ.3,000లకు ప్రభుత్వం పెంచిన నగదును జనవరి ఒకటో తేదీ నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగే కార్యక్రమాలకు ప్రతి మండలంలో మంత్రులు, శాసనసభ్యులు హాజరయ్యేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి వచ్చే లేఖను ప్రతి లబ్ధిదారునికి అందించాలన్నారు. ఈనెల 23వ తేదీన ప్రారంభించే వై.ఎస్.ఆర్. ఆసరా పథకాన్ని 31వ తేదీ వరకు అన్ని మండలాలలో లబ్ధిదారులకు పంపిణీ జరిగేలా చూడాలన్నారు. వై.ఎస్.ఆర్. చేయూత పథకం లబ్ధిదారులకు ఫిబ్రవరి ఐదు నుంచి 14వ తేదీ వరకు యూనిట్లు పంపిణీ చేయాలన్నారు. లబ్ధిదారుల అభిప్రాయాలను వెల్లడించాలన్నారు. ఎంపికైన వారికి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అనుబంధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే అంగన్వాడీలకు ఆర్థిక భరోసా

విశాలాంధ్ర - రేపల్లె : తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు అంగన్వాడీలకు సామాజిక, ఆర్థిక భరోసా కల్పించారని ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ అన్నారు. ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో 17 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు టీడీపీ జనసేన పార్టీ నాయకులు శిబిరం వద్దకు చేరుకుని అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు వైసీపీ పాలనలో సమస్యల వలయంలో చిక్కుకున్నాయని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అంగన్వాడీలు రోజు ఏదో ఒక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామాలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించకుండా 17 రోజులుగా అణచివేతలు, వేధింపులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. తాము అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే రూ.1000 అదనంగా వేతనాలు పెంచుతామని హామీలు ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు అంగన్వాడీల వేతనాలను రూ.4500 నుండి 2018 జులై నాటికి రూ.10,500 పెంచారని చెప్పారు. అంగన్వాడీ కుటుంబాలకు రూ. 5 లక్షల చంద్రన్న భీమా అందించి వారి కుటుంబాలలో ఆర్థిక భరోసా కల్పించిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. టీడీపీ ప్రభుత్వంలో అంగన్వాడీలకు సంక్షేమ పథకాలను అందిస్తే, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలను దూరం చేశారని విమర్శించారు.

అంగన్వాడీల సమ్మెకు టీడీపీ-జనసేన మద్దతు

నిత్యావసరాల ధరలు, పెట్రోల్, డీజిల్, విద్యుత్ ధరలు , పన్నులు పెంచి ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. అంగన్వాడీలు చేస్తున్న శ్రమకు తగిన వేతనాలు పెంచాలని అడిగితే అణచివేతలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ, అంగన్వాడీలు, అడ్వకేట్లు, విఆర్వో లు,సర్వశిక్ష అభియాన్ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు సర్పంచులు, ఆందోళనలకు పిలుపునివ్వటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలోని అరాచక శక్తులు అంగన్వాడీల, హత్య కు, ఆత్మ హత్యలకు కారణం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ వైసీపీ నాయకులు తమ ఇంట్లో వివాహానికి అంగన్వాడీల వద్ద డబ్బులు వసూలు చెయ్యటం సిగ్గుచేటన్నారు. టీడీపీ జనసేన అధినేత లు ఉమ్మడిగా అందరికి న్యాయం చేయాలనే సంకల్పంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు చెప్పారు. అంగవాడీలకు అండగా ఉండి తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నాగంజానేయులు, బాలాజీ సీఐటీయూ నాయకులు మణిలాల్ అంగన్వాడీలు జనసేన టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

అక్రమంగా నమోదు చేసిన ఓట్లు తొలగింపు

విశాలాంధ్ర-పర్చూరు: ఓటర్ల జాబితాలో అక్ర మంగా చేర్చిన ఓట్లను తొలిగించారని వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణ మోహన్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆమంచి మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో అక్రమంగా 19 వేల ఓట్లను నమోదు చేశారని, 2019 ఎన్నికల సమయంలో 20 వేలు ఓట్లను నమోదు చేశారని తెలిపారు. బిఎల్‌ఓలు గతంలో 6 వేలు ఓట్లను అక్రమంగా ఉన్న ఓట్లను గుర్తించి తొలిగించారని, ప్రస్తుతం 10,468 ఓట్లను తొలిగించారని తెలిపారు. నూతనంగా 9 వేల మంది ఓటు హక్కును పొందారని, ఎన్నికల అధికారి తిరస్కరించిన 4 వేల ఓట్లపై జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 2.26 లక్షల ఓట్లు ఉన్నాయని తెలిపారు. మృతులు, వివాహము ద్వారా గ్రామాలు విడిచి వెళ్ళినవారు, డబల్ ఎంట్రీలు, ఉద్యోగరీత్యా శాశ్వతంగా ఇతర ప్రాంతాలలో స్థిరపడిన వారి ఓట్లను తొలిగించాలని, బిఎల్‌ఓలు, పార్టీ నాయకులు కృషి చేయటం ద్వారా అక్రమ ఓట్లు తొలిగింపు ప్రజాస్వామ్యయుతంగా, సమర్థవంతంగా, చట్టప్రకారం సాధ్యపడిందని, వారికి పార్టీ తరుపున ధన్యవాదములు తెలిపారు. వీరివెంట పార్టీనాయకులు కటారి అప్పారావు, బందారు ప్రభాకరరావు, ముప్పాళ్ళ రాఘవయ్య, మల్లా శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశ ప్రజల సంక్షేమం

విశాలాంధ్ర - వేమూరు : దేశ ప్రజల సంక్షేమం, కోసమే ఆనాడు కాంగ్రెస్ పార్టీని స్థాపించడం జరిగిందని, ఆనాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ వారి సంక్షేమం కోసం పాటుపడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు యార్లగడ్డ గోపి తెలిపారు .కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆయన కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ 138 వసంతాలు పూర్తి చేసుకుని 139వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని, సమానత్వాన్ని, దేశ నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నది భారత రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి యువతను నిర్వీర్యం చేస్తుందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగం పేదరికం ఎక్కువయ్యాయి అని, దీనివలన ఇతర రాష్ట్రాలకు నిరుద్యోగులు వెళ్ళిపోతున్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించి 2024 లో రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడం కోసం అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

జగనన్న పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జగనన్న పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు నిండుకుంటున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలోని 18, 19, 28, 32, 34, 35, 49, 52 డివిజన్లకు సంబందించిన నాయకులతో మంత్రి రజని స్థానిక కొరిటిపాడు ప్రధాన రహదారిలో ఉన్న వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజని మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధంగా గుర్తించాలన్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రజల కోసం ఎంతో చేశారని, ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటిలో వెలుగులు నింపిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని అన్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపును ఈ రాష్ట్ర ప్రజల గెలుపుగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో విజయం సాధించడమే లక్ష్యంగా జగనన్న తనను ఇక్కడికి పంపినట్లు చెప్పారు. పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా అందరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో ప్రభుత్వంపై ఎంతో సానుకూలత ఉందన్నారు. ఈ సమావేశంలో పశ్చిమ నియోజకవర్గంలోని ఆయా క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు నిమ్మల వెంకటరమణ, యోగేశ్వరరావు, పడాల సుబ్బారెడ్డి, ఈచంపాటి వెంకటకృష్ణ, రాజలత, బోడపాటి ఉషారాణి కిషోర్, పల్లపు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల చైతన్య రథయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో జరిగే ముదిరాజుల చైతన్య రథయాత్రను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు నారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టిచెరుకూరు మండలం కొర్నిపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముదిరాజుల చరిత్రను సమాజానికి తెలియజేస్తూ, ముదిరాజులను ఐక్యం చేయటమే లక్ష్యంగా చైతన్య రథయాత్ర కొనసాగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం రెండు ఎమ్మెల్యే సీట్లు, ఒక ఎమ్మెల్సీ ఇవ్వాలని పార్టీలను డిమాండ్ చేశారు. ఏ పార్టీ ముదిరాజులకు సీట్లు కేటాయిస్తే వారికి మద్దతు తెలుపుతామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లిబోయిన రాజు ముదిరాజ్, రమేష్, సీతయ్య, ఏడుకొండలు, దుప్పల శివాజీ, సంగనబోయిన సాంబశివరావు, వెల్లంపాటి వెంకటరావు, అమావాస్య సీతయ్య, మరిబోయిన నీలాంబరం, ఈగ సీముడు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అరవింద స్కూల్‌లో వర్క్ షాప్

విశాలాంధ్ర-తాడేపల్లి : అరవింద విద్యాసంస్థల పూర్వపు డైరెక్టర్ కీర్తిశేషులు చాగంటి చంద్రశేఖర్ రెడ్డి(రాజా సార్) స్మృత్యర్థం జనవరి 8, 9, 10వ తేదీలలో మూడు రోజులపాటు కుంచనపల్లిలోని అరవింద ఉన్నత పాఠశాలలో జరగనున్నట్లు, ఈ వర్క్ షాప్‌లో ప్రభుత్వ, ప్రైవేటు స్కూలు విద్యార్థులకు ఈ వర్క్ షాప్ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సాయి అరవింద్ గురువారం తెలియజేశారు. ఈ స్కూల్ ఇంటెన్సివ్ కార్యక్రమాలలో పిల్లలకు యోగ, సంగీతం, కథలు, కవితలు రాయడం, బొమ్మలు వేయడం, క్లేవార్క్, క్రాఫ్ట్, థియేటర్, టింకరింగ్, కంప్యూటర్స్ తదితరాలలో ఏదైనా మూడింటిలో ప్రతి ఒక్కరికి నిష్ణాతులతో శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. మూడు రోజులపాటు ఉచితంగా జరిగే ఈ కార్యక్రమానికి ముందుగా ఓ టీచర్, ఐదుగురు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. రకరకాల విషయాలు తెలుసుకోవడానికి, ఎన్నో నేర్చుకోవడానికి పిల్లల కోసం పనిచేసే మంచి విద్యావేత్తల అనుభవాలు వినడానికి ఇదో మంచి వేదికగా భావించి, స్కూల్ పిల్లలను పంపించాలని స్కూల్ నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గలవారు 9573142274లో సంప్రదించవచ్చని తెలిపారు.